


# ఘనంగా వార్త ఈడి జన్మదిన వేడుకలు

**హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు తినుబండారాలుమజ్జిగ వితరణ**



బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 23 ప్రభాత వార్త : వార్త జాతీయ దినపత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ సంఘీ జన్మదినోత్సవం సందర్భంగా వార్త కడప అన్నమయ్య జిల్లా బ్యూరో రఘునాథ్, సర్క్యులేషన్ సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు, అడ్వర్టైజ్మెంట్ మేనేజర్ గురుప్రసాద్, బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు హాస్పిటల్ సూపర్డెంట్ కుంచాల వెంకటసుబ్బారెడ్డి అర్బన్ ఎస్ఐ జయరామి రెడ్డి చేతుల మీదుగా పలువురు రోగులుకు పండ్లు, తినుబండారాలను,

## సమస్యల రహిత సమాజం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

..చిన్నమండెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



సమస్యల రహిత సమాజం కోసం జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా అన్నమయ్య జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను సమస్యలు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

# పది ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు

- 90.90 శాతం ఉత్తీర్ణత పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
- 47.64 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి సీతారామరాజు జిల్లా లాస్ట్
- యధాతథంగా ఈ సంవత్సరం కూడా బాలికలదే హవా

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 23
పదవ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా. ఫలితాలను చేశారు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్, మన మిత్ర వాట్సప్, లీప్ యాప్‌లో రిజల్ట్స్ ను పొందుపరిచారు ఈ సంవత్సరం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 81.14 నమోదైంది.ఇక ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 93.90 ఉత్తీర్ణత రేటుతో మొదటి స్థానంలో ఉంది. చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 47.64 శాతంతో పరిమితమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,680 పాఠశాలల్లోని విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించారు. అమ్మాయిలు 84.09 శాతం, అబ్బాయిలు 78.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. అబ్బాయిల కంటే అమ్మాయిలు 5 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా 16 పాఠశాలల్లో ఒక్కరు కూడా పాస్ కాలేదు. కడప జిల్లా వ్పప్తంగా 27802 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 22361 మంది పాసయ్యారు వీరులో బాలికలు 13470 మంది గాక బాలురు 14332 మంది. మొత్తంగా 5441 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు కడప జిల్లా 80.43 శాతం నమోదయింది

**సప్లిమెంటరీ పరీక్షలు తేదీలు ఇలా.. ..** పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఇక ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28, వరకు నిర్వహించనున్నటల్లు మంత్రి లోకేష్ తెలిపారు. సప్లిమెంటరీ ఫీజు ఈ నెల 24 నుంచి 30 వ తేదీ వరకు అదనపు రుసుము చెల్లించకుండా ఫీజులు చెల్లించుకోవచ్చని తెలిపారు. అదనపు రుసుము రూ.50తో.. మే 18వ తేదీ వరకు చెల్లించవచ్చని అధికారులు తెలిపారు. పదో తరగతి, ఒపెన్ స్కూల్ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. విద్యార్థులు సులువుగా వాట్సప్‌లో 9552300009 అనే నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని సందేశం పంపాలి. ఆ తర్వాత పదో తరగతి ఫలితాలను ఎంపిక చేసుకుని అక్కడ రోల్ నంబర్, డేటాఫ్ బర్త్ నమోదు చేస్తే క్షణాల్లో పీడీఎఫ్ రూపంలో ఫలితాలు పొందవచ్చు ప్రభుత్వం ఇటీవల లీప్ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకుంది. దీని ద్వారా ఉపాద్యాయులు, ప్రధనోపాధ్యాయులు వారి పాఠశాలల్లోని విద్యార్థుల ఫలితాలు చూసుకోవచ్చు. ఇక ఇదే యాప్‌లో తల్లిదండ్రులు కూడా లాగిన్ అయి.. వారి పిల్లల ఫలితాలను చూసుకోవచ్చు.

**మే 19 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు** ఏపీ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుండి 28 వరకు నిర్వహించనున్నారు / సైట్లో బీలీ లాగిన్ ద్వారా ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఎగ్జామ్ ఫీజు చెల్లించవచ్చు. లేటు ఫీజు రూ.50తో మే 19 వరకు దరఖాస్తు చేయవచ్చు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 24 నుంచి మే 1 వరకు అవకాశమిచ్చారు. రీకౌంటింగ్‌కు ఫీజు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీ వెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాలి.

# వైభవంగా వినాయక విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

: స్వామివారిని దర్శించుకున్న పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు



## .. 598 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ స్థానం

**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన పి. వెన్నెల స్నేహిత .**

పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



202425 విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు, పీలేరు చరిత్రలో కనీవినీ ఎరుగని అద్భుత ఫలితాలన సాధించి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విఎస్ఎన్ విద్యాసంస్థలకు చెందిన పి. వెన్నెల స్నేహిత రికార్డ్ స్థాయిలో 600/598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలోనూ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా ఎస్. రెడ్డి తనూజ, టి. సూషన్ రాజ కుమారి, ఆర్. స్నేహసాయిలు 600/594 మార్కులు సాధించగా, కె. వైష్ణవి, ఎం. కార్తీక్ రెడ్డి. కె. జశ్విత 600/593 మార్కులు సాధించారు

## 597 మార్కులతో బోవిళ్ళ హిమబిందు
## బద్వేలు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం



బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 23 : రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో బద్వేల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని, అట్లూరు మండలం చింటూ వాండ్లపల్లె రైతు కుటుంబానికి చెందిన గోపాల్ రెడ్డి యశోదల పుత్రిక బోవిళ్ల హిమబిందు 600 మార్కుల కు గాను 597 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకు కైవసం చేసుకొని బద్వేలు నియోజకవర్గస్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ బి.రాజ మనోహర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించినందుకుగాను పాఠశాల యాజమాన్యం 50 వేల రూపాయల నగదు బహుమతి అందచేశారు ఈ విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ బి. రాజ మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి అభినందించారు.







## 10 ఫలితాలలో సత్తా చాటిన పవన్ స్కూల్ విద్యార్థులు

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త:10వ తరగతి పరీక్షా ఫలితాలో కడప నగరంలోని అక్కయపాలెం లో ఉన్న పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎం. స్రవంతి 596 మార్కులతో గివీశిశినిళి గా నిలిచింది. టి. స్నేహ లతా 594, టి. స్నేహ లతా 594, ఎస్. మాలిక్ బాషా 588, ఎస్ హర్ష మణికంఠ 586, బి. వెంకట యశ్విత 585 మార్కులతో పాటు 20 మంది పైగా 550 పైన మార్కులు సాధించడమే కాక 100 శాతం రిజల్ట్స్ తో 500 పైగా 50 మంది విద్యార్థులు సాధించారు కరెస్పాండంట్ లెక్కల జోగి రామి రెడ్డి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో వీరికి అభినందనలు తెలియజేశారు ఇంతటి గణ విజయము సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ఎంతో నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ వద్దకు విద్యార్థులు తీసుకొస్తారని వారి ఆశలను నెరవేర్చే విధంగా ప్రతిక్షణం విద్యార్థులను పరీక్షలకు మానసికంగా పరీక్షలకు సంసిద్ధం చేయడంలో తమ టీచర్లు ఎంతో కృషి చేశారని ఉపాధ్యాయులను కొనియాడారు రాబోయే రోజుల్లో కూడా పవన్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు పట్టుబడి ఉంటుందని తెలిపారు

### ఆంగ్ల సాహిత్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా డాక్టర్ షాహీన్ కు అవార్డు ప్రధానం

మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త.

ఆంగ్ల భాషా బోధనలో ప్రేరణాత్మక విధానాలను అనుసరిస్తూ, విద్యార్థులకు విజ్ఞానాన్ని చేరువ చేస్తూ, పరిశోధన రంగంలో అపార కృషిని అందించిన డా. కె. షాహీను కు ఏకలవ్య లిటరరీ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా అందించే ఇన్స్పైరింగ్ టీచర్ ఆఫ్ ఇంగ్లీష్ అవార్డు ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న నిర్వహించబడే ఇంగ్లీష్ భాషా దినోత్సవం సందర్భంగా ఈ ఎల్ ఆర్ ఎఫ్ ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేస్తుంది. ఇంగ్లీష్ భాషా వికాసానికి సేవలందించిన వారికి ఈ అవార్డులు లభిస్తాయి. ఈ ఏడాది మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కలశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డా. కె. షాహీన్ ను అవార్డు వరించింది. షాహినా గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ వృత్తిలో తన ప్రతిభను చాటుతూ, విద్యార్థులలో భాషాపట్ల ఆసక్తిని పెంపొందిస్తూ విద్యా, పరిశోధన రంగాల్లో ఎంతో మంది విద్యార్థులకు, పరిశోధకులకు మార్గదర్శిగా నిలిచారు. డా. షాహీన్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతినుండి ఎం. ఏ., బి, ఎడ్, పూర్తి చేసి, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం నుండి పిహెచ్ డి పొందారు. ఆమె తన పరిశోధనాలో రెండుపుస్తకాలను రచించడంతోపాటు ఎనిమిది ఆంగ్ల సాహిత్య పుస్తకాలకు ఎడిటర్ గా వ్యవహరించారు. అలాగే వందకు పైగా జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లు, వర్క్ షాప్లు, కాన్ఫరెన్స్ లలో పాల్గొనడం జరిగింది. అవార్డు సాధించిన అధ్యాపకురాలిని ప్రిన్సిపల్ యువరాజు, తోటి అధ్యాపకులు అభినందించారు.

## దౌర్జన్యంగా ఆక్రమించిన స్థలాన్ని ఇప్పించాలంటూ కలెక్టర్, ఎస్పీలను మొరపెట్టుకున్న మాజీ సైనికుడు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: కొత్తపల్లి గ్రామపంచాయతీ ఎంజి ఆటోనగర్ ఏరియాలోని సర్వే నెంబరు 509/1 లో 8 సెంట్లు స్థలాన్ని కొందరు పెద్దలు ఆక్రమించారంటూ కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు పెట్టా రవికుమార్ బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తన ఆక్రోసం వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సైనికుడిగా రిటైర్మెంట్ అయి వచ్చిన డబ్బులతో తాను ఎనిమిది సెంట్ల స్థలాన్ని కొత్తపల్లికు చెందిన నా గులారపు దేవభూషణం ద్వారా కొన్నానని అయితే మల్లెల మురళీధర్ రెడ్డి అనే వ్యక్తి పక్కనున్న స్థలం కొని తనది కూడా కలిపేసుకుని దౌర్జన్యంగా తన స్థలంలో పాటిన రాళ్లను తొలగించారని జిల్లా కలెక్టర్ ఎస్పీలు కల్పించుకొని తన స్థలాన్ని తనకు ఇప్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో తనకు జీవనాధారం ఉండదని రోడ్డున పడతానని ఆవేదన వెల్లబుచ్చారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన మదనపల్లి విద్యార్థులు

### 597 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన సంసత రెడ్డి




మదనపల్లి క్రైమ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త.

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మదనపల్లి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో మదనపల్లి విద్యార్థిని సంచిత రెడ్డి 597 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. శ్రీ చైతన్య టెక్నో స్కూల్.. మదనపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభను చాటారు. ఆ పాఠశాల విద్యార్థి ని సంసిత రెడ్డి 600 మార్కులకు గాను, 597 మార్కులు సాధించగా, బ్రింద 596 మార్కులు, సాయి మోక్షజ్ఞ 595 మార్కులు, శరణ్య 595 మార్కులు సాధించారు. అలాగే 100 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు పాఠశాల ఆర్ ఐ శ్రీధర్ తెలిపారు. ఉత్తమ్ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. భాష్యం విద్యాసంస్థలో... పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు ప్రతిభ చాటునట్లు ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలు యజ్ఞప్రియ 53 మార్కులు సాధించగా, మోక్షిత్ 590 మార్కులు, హాసిని 59 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పది ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో రికార్డు మార్కులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల నుంచి పరీక్షకు మొత్తం 85 మంది విద్యార్థులు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 52 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన విద్యా శాఖ అధికారులు

లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 23 ప్రభాత వార్త



2025 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యా శాఖ అధికారులు ఎంఈఓ 1 చక్రనాయక్ , ఎంఇఓ 2 వెంకట సుబ్బయ్యలు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఇఓ లు మాట్లాడుతూ విశ్వభారతి హై స్కూల్ విద్యార్థిని ఎస్.అర్షియ 583 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించగా దేవలంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కిషోర్ బాబు 579 మార్కులతో ద్వితీయ స్థానం , జాండ్రపల్లి జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థి తనీష్ కుమార్ 575 మార్కులతో తృతీయ స్థానాన్ని సాదించారన్నారు. అలాగే ఏ.పి.మోడల్ స్కూల్ 573 మార్కులు , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 559 మార్కులు , మనీషా విద్యానికేతన్ 550 మార్కులు , నలంద విద్యానికేతన్ 549 మార్కులు , జిల్లా పరిషత్ పర్వత రెడ్డిగారి పల్లె 546 మార్కులు , వెలుగు పాఠశాల 493 మార్కులు , కస్తూరిభా పాఠశాల 480 మార్కులు సాధించినట్లు ఎంఈఓలు తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 373 మంది పరీక్షలు రాయగా వారిలో 233 మంది ఉత్తీర్ణులయ్యారని అంటే 62.5 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ 1 చక్రే నాయక్ వెంకటసుబ్బయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి స్కూల్ డైరెక్టర్ ఆర్ రామచంద్రయ్య , హెడ్ మాస్టర్ రవీంద్ర , ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి , అబ్దుల్ రౌఫ్ , తదితరులు పాల్గొన్నారు.

### హీరో బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 23, ప్రభాత వార్త : స్థానిక మైదుకూరు రోడ్డు నందు ఏర్పాటు చేసిన నరసింహ హీరో షోరూంను బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మారిన కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ బైక్ ను కోరుకుంటున్నారని, కావున బైక్ షోరూం ల ఏర్పాటు ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, అన్నవరం రామోహన్ రెడ్డి, బచ్చల ప్రతాప్, బద్వేలు రవి, ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్సి ఫలితాలలో ప్రభంజన వర్షం కురిపించిన శ్రీనివాస స్కూల్ స్కూల్ కరెస్పాండంట్ పి. కేశవులు



వేంపల్లె: ఏప్రిల్ 22 (ప్రభాత వార్త): వేంపల్లి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అద్వితీయ ఫలితాలను సాధించడం జరిగింది. కేవలం పట్టుమని పదిమందితో అత్యుత్తమ ఫలితాలు రావడం మా నిరంతర శ్రమకు నిదర్శనం అని స్కూల్ కరస్పాండెంట్ కేశవులు అన్నారు. ప్రతి సంవత్సరం పదోవ తరగతిలో పురాభివృద్ధి ఫలితాలలో శ్రీనివాస పాఠశాల ముమ్మందుకు వెళుతుంది అన్నారు. స్కూల్ టాపర్ గా టీ. అరవింద్ రెడ్డి 591 మార్కులతో విజయందుందబి కొనసాగించడం జరిగింది,560 మార్కులతో ద్వితీయ స్థానం, 551 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. గతంలో కూడా అనేక పోటీ పరీక్షలలో అంతరాష్ట్ర సరసన శ్రీనివాస స్కూల్ నిలిచింది అని కరెస్పాండంట్ పి. కేశవులు, డైరెక్టర్ పి.చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పివిఎల్. విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ మరియు డైరెక్టర్.

## ఉగ్రవాదాన్ని అంతం చెయ్యాలి

**పర్యాటకులను రక్షణ కల్పించడంలో బిజెపి విఫలం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు**



మదనపల్లె ఏప్రిల్ 23 ప్రభాత వార్త

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఖండించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు.క్షతగాత్రులుశీఘ్రంగా కోలుకుకోవాల ని ఆయన ఆకాంక్షించారు.



## పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్..**

మదనపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యటకులేలక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు తెగబడడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఖండించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన పర్యాటకులపై కాల్పులు జరపడం అత్యంత హేయమైన చర్య అన్నారు.

### సామాజిక ఆరోగ్యానికి వ్యాధి నిరోధక టీకాలు ఎంతో అవసరం.

మైదుకూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు సక్ర మంగా అందించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ఉమావ ఎహేశ్వర్ కోరారు మండ లంలోని జీ వీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ం పరిధిలోని తువ్వపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్ ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధా, ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, సి హెచ్ ఓ మునిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ నవనీతమ్మ, సిహెచ్ఓ ప్రియదర్శిని మరియు ఏఎన్ఎం ఉమాదేవి పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 23 ప్రభాత వార్త

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా త్రాగునీరు , విద్య , వైద్యం పారిశుధ్యం , ఉపాధి , రోడ్లు ,ఇల్లు తదితర విషయాలపై చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. కాబట్టి ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు , జెడ్పిటిసిలు ఎంపిటీసీలు , సర్పంచులు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## అదుపుతప్పి కంటైనర్ లారీ బోల్తా

ముద్దనూరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త:

ముద్దనూరుతాడిపత్రి ప్రధాన రహదారిలో మండలంలోని యామవరం వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామస్తులు వివరాల మేరకు కడప నుంచి తాడిపత్రి వైపు వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపారు,

## మళ్ళీ మండల్ ఫస్ట్ తొండూరు హైస్కూల్..




తొండూరు ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):నేడు వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పులివెందుల తాలూకా తొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల వరుసగా మూడోసారి మండల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.57 విద్యార్థినీ విద్యార్థులు మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించారు. 576 మార్కులతో అట్ల భవిత మండల్ స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచింది. 568 మార్కులతో జస్వంత్, 564 మార్కులతో వేదవికాస్, 545 మార్కులతో మునిచేతన్, హరికేశవ తర్వాతి స్థానాలలో నిలిచారు.వరుసగా మూడోసారి మంచి ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు కె. వి. సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

### శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే తప్పవు చర్యలు.

తొండూరు ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :



తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం నందు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ వెంకట రమణ హెచ్చరించారు. పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ,నేరరహిత తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో బుధవారం రూరల్ సీఐ వెంకట రమణ ఆధ్వర్యంలో నాకబందీ నిర్వహించారు సత్ప్రవర్తనతో జీవించాలని,నేరప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల జీవన విధానం,జీవనోపాధికై వారు చేస్తున్న వృత్తులపై పోలీస్ అధికారులు ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంటుందని,నేరప్రవృత్తిని విడనాడకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తొండూరు ఎస్సై గణ మద్దిలేటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### పదవ తరగతి ఫలితాలలో నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



స్థానిక తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బద్వేల్ నారాయణ విద్యార్థులు మార్కుల ప్రభంజనాన్ని నెలకొల్పారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ గారు తెలిపారు. మా విద్యార్థులు100 ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధికంగా సాయిరాం గణేష్ అనే విద్యార్థికి 591 మార్కులు సాధించారన్నారు. గౌరీష్ కుమార్ 590, చరిష్మా 590 మార్కులు సాధించారు. మొత్తం 50 మంది విద్యార్థులలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ కిషోర్, అకాడమిక్ డీన్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## పదిలో టాపర్ ఇర్ఫాన్ ఏపీ మోడల్ స్కూల్

పెద్దమండెం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దమండెం మండల టాపర్ గ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్ ఇర్ఫాన్ కు 571 మార్కుతో సాధించాడు రెండవ టాపర్ జిల్లా పరిషత హై స్కూల్ విద్యార్థిని ఎస్ షరియా అంజుమ్ 550 మార్కులతో మూడవ స్థానంలో 545 మార్కులతో శరత్ కుమార్ మరియు అర్పియా మండల టాపర్లుగా నిలిచారు ఎల్లంపల్లి హైస్కూల్లో 70 శాతం కంచర్ల ఉర్దూ 97 కలిసారుల తెలుగు 82 వెలిగల్లు జడ్పీహెచ్ఎస్ 85 ఏపీ మోడల్ స్కూల్ పెద్దమండెం 79 కేజీబీవీ 89 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లు మనోహర్ రామకృష్ణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామానుజుల నాయక్ తెలిపారు

## 10వ తరగతి లో 77 శాతం ఉత్తీర్ణత

చిన్నమండెం ఏప్రిల్ 23 ప్రభాత వార్త: మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో 77 శాతం మంది ఉత్తీర్ణత సాధించి నట్లు యం ఈ ఓ శివానాయక్ తెలిపారు. అన్నిపాఠశాలల నుండి 341 మంది పరీక్షలు వ్రాయగా 263 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.చిన్నమండెం గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఆసిఫా 574 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది.అలాగే కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థిని యశ్విత 571 మార్కులతో రెండో స్థానం,మోడల్ స్కూల్ విద్యార్థి సంజయ్ 570 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు.ఉర్దూ పాఠశాలలో 21 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందరూ పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.వీరిని ఆయా పాఠశాలల ఉపాధ్యహులు యం ఈ ఓ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

### ఉపాధి కూలీలకు మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేయాలి

లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని కస్తూరి రాజుగారిపల్లి గ్రామం గుర్రయ్యగారిపల్లి చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో బుధవారం సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పని జరిగే చోట మజ్జిగ మంచినీళ్లు నీడనిచ్చే టెంట్లు ప్రాథమిక చికిత్స అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

### తంబళ్లపల్లె ఫొటోలు1,2 నవీన్ కుమార్ రెడ్డి, వహీద్.

### ..టెన్త్ లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.

తంబళ్లపల్లె ఏప్రిల్ 23 ప్రభాతవార్త ః




తంబళ్లపల్లె మండలంలో టెన్త్ విద్యార్థుల ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మోడల్ స్కూల్లో 72 మంది విద్యార్థులకు గాను 69 మంది పాసై 96 హైయెస్ట్ మార్కులు నవీన్ కుమార్ రెడ్డి 589, ఎస్ వహీద్ 575 మార్కులు సాధించారు. బలకవారిపల్లె హైస్కూల్లో 10 మందికి ముగ్గురు పాసై 30 , హైయెస్ట్ మార్కులు 514, గోపి దిన్నే లో 30 మంది కి 19 మంది పాసై 63.3 , హైయెస్ట్ మార్కులు 558, కన్నెమడుగులో 40 మందికి 25 మంది పాసై 62.5 హైయెస్ట్ మార్కులు 521, కోసువారిపల్లి లో 34 మందికి 30 మంది పాసై 88 హైయెస్ట్ మార్కులు 539, రేణుమాకుల పల్లెలో 15 మందికి 14 మంది పాసై 93 హైయెస్ట్ మార్కులు 495, తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో 54 మందికి 32 మంది పాసై 59 హైయెస్ట్ మార్కులు 575, కస్తూరి బాలికల పాఠశాలలో 35 మందికి 33 మంది పాసై 95 హైయెస్ట్ మార్కులు 551, బిసి వెల్ఫేర్ గురుకులంలో 32 మందికి 29 మంది పాసై 90.63 హైయెస్ట్ మార్కులు 569, ఎస్టి గురుకులంలో 12 మందికి ఐదు మంది పాసై 41 హైయెస్ట్ మార్కులు 456 మార్కులు సాధించారు. ఫలితాల సాధనలో మోడల్ స్కూల్ మరోసారి అగ్రస్థానంలో నిలవడంపై ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందాన్ని ఎంఈఓలు త్యాగరాజు, సుబ్బరాయుడు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తదితరులు ప్రశంసించారు.

### మానవ హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :



మానవ హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు డేవిడ్ కళ్యాణ్ రాజ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని శివశంకర షాపింగ్ మాల్ లో హెచ్ ఆర్ పిసిఏ ప్రొద్దుటూరు అధ్యక్షులు ప్రతాప్ కుమార్ ఏర్పాటు చేసిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రొద్దుటూరు నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎంప్లాయ్ పెంచలయ్య, జమ్మలమడుగు హెచ్ ఆర్ పిసిఏ అధ్యక్షురాలు రాణి, యర్రగుంట్ల అధ్యక్షులు విశ్వనాథ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి అవగాహన కలిగి వుండాలని, గృహహింస, బ్రూణ హత్యలు, బాల్య వివాహాల గురించి సమాచారం తెలిస్తే అడ్డుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ పిసిఏ సభ్యులు పాల్గొన్నారు.

## 25న గురుకుల ప్రవేశ పరీక్ష

పీలేరు కె.వి పల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థచే నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో మరియు గురుకుల జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రవేశ పరీక్ష అన్నమయ్య జిల్లా రాయచోటి నందు నాలుగు పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం చెన్నకేశవులు ఒక ప్రకటన చేసారు. . సందేహాల కొరకు జిల్లా కోఆర్డినేటర్ 87126 250 76 నంబర్ను సంప్రదించవచ్చును.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

మదనపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, మదనపల్లె, ఎన్ఎస్ఎస్ యూనిట్, కెరియర్ గైడెన్స్ సెల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శక్తి ఆప్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలు గా డిఎస్పి మహేంద్ర , సిఐ వెంకటరమణ, శక్తి టీం ఇన్చార్జ్ గాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగించి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇంచార్జ్ నలిని మరియు కెరియర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

### బొప్పాయి అరటి క్షేత్రాలను సందర్శన,కెవికె అధిపతి, కెవికె శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు,

మైదుకూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



మైదుకూరు మండలం ఆదిరెడ్డి పల్లె లో ఉండే పకృతి వ్యవసాయ రైతు కిన్నెర. ఓబయ్య, బొప్పాయి మరియు అరటి క్షేత్రాలను కెవికె వనిపెంట అధిపతి డాక్టర్ యం. బాలకృష్ణ మరియు డాక్టర్ బి ఎన్ కాంతి శ్రీ, లతోపాటు అనంతరాజు పేట ఉద్యాన కళాశాల విద్యార్థులు అందరూ పరిశీలించారు. రైతు అవలంబిస్తున్న పురాతన పద్ధతులైన సాధారణ చీర తొడుగులను బొప్పాయిని పండు ఈగ నుండి మరియు అధిక ఉష్ణోగ్రతలు నుండి కాపాడుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఇది పకృతి వ్యవసాయ పద్ధతులలో అత్యంత విలువైన ప్రక్రియని విద్యార్థినిలకు తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఆదిరెడ్డి పల్లె రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

### పది ఫలితాల్లో కె.వి పల్లి మండల విద్యార్థుల ప్రతిభ

పీలేరు కె.వి.పల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని మండల విద్యా శాఖాధికారులు రెడ్డి భాషా , సుబ్రమణ్యం రెడ్డి లు ఓ ప్రకటన లో తెలిపారు.మొత్తం 475 మంది పరీక్షలు వ్రాయగా 372 మంది పాసయ్యారని 76 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జి.కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సి.జీవన్ చందు 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలువగా, సొరకాయల పేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఎస్. యూనస్ 579 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించగా,ఏపీ మోడల్ స్కూల్, కె వి పల్లి విద్యార్థి జి.యోగేష్ కుమార్, ఏపీ రెసిడెన్షియల్,గ్యారంపల్లి విద్యార్థి బి.తులసీ రామ్ ఇరువురూ 575 మార్కులతో సంయుక్తంగా మండల తృతీయ స్థానం లో నిలిచారని మండల విద్యాధికారులు తెలియజేశారు.అంతేగాక ఉత్తీర్ణత సాధించిన మండల పరిధి లోని విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పరీక్షలు తప్పిన విద్యార్థులు మనోధైర్యం తో తిరిగి బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని కోరారు.

## పదిలో సత్తాచాటిన విద్యార్థులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



వాల్మీకిపురం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని యశశ్విని 576 మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచినట్లు కరెస్పాండంట్ ఏ.ఎస్.ఎన్ కుమార్ తెలిపారు. అలాగే పట్టణంలోని విశ్వమైత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని రోహిణి 575 మార్కులు సాధించి మండల రెండవ స్థానంలో నిలిచినట్లు కరెస్పాండంట్ ఇంద్రనాథ్ తెలిపారు. అలాగే జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన పులి లోకిత 571 మార్కులు సాధించి మండల 3 వ స్థానంలో నిలచగా, గౌసియ 570, పునీత 570, రుక్సర్ తబసుమ్ 557 మార్కులు సాధించినట్లు హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. అలాగే మండలంలో మొత్తం 529 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 386 మంది విద్యార్థులు పాస్ కాగా, 143 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు.

## ఫ్లాట్ బుకింగ్ నిర్ణయంతో రిజిస్ట్రేషన్లు సులభతరం సబ్ రిజిస్టర్ శివకుమారి



పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం తీసుకున్న స్లాట్ బుకింగ్ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ సేవలు సులభతరం కా నున్నట్లు మండల సబ్ రిజిస్టర్ శివకుమారి అన్నారు. బుధవారం తాను మాట్లాడు తూ ఈ రిజిస్ట్రేషన్ ద్వారా గంటల తరబడి వేచి ఉండే ఇబ్బంది ఉండదన్నారు. ఈ సేవల్లో తమ వ్యక్తిగత మరియు ఆస్తుల వివరాలను పొందుప రచడంతో రసీదు పొందవచ్చన్నారు. ఆ రసీదు తో తమకు కేటాయించిన సమయంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా 20 నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మండల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి పనులను వేగవంతం చేయండి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రొద్దుటూరు ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులు సమీక్షించారు. ప్రధానంగా వేసవి కాలంలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. అలాగే హౌసింగ్ స్కీమ్ పై చర్చించారు. ప్రత్తి లబ్ధిధారున్ని ప్రత్యేకంగా వెరిఫై చేయాలని ఆదేశించారు. బొల్లారం, రామేశ్వరము, మీనాపురంలో గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిలో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే వరద కోరారు. అలాగే టిడ్కో ఇల్లు కూడగొట్టి అందులో వచ్చిన ఇనుము అమ్ముకున్నారని విచారణ జరిపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రొద్దుటూరు ప్రధాన కాలువల నుండి వెళ్లే మురుగు నీరు ఔట్ లెట్ విధానాన్ని త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ మరియు ఇరిగేషన్ శాఖ సంయుక్తంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామీణ ఉపాధి పనులను సైక్లింగ్ పద్ధతిన చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సాయి శ్రీ, తహసీల్దార్ గంగయ్య, కమిషనర్ మల్లికార్జున, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం



జమ్మలమడుగు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: జమ్మలమడుగులో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందర పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జంగాల మునిస్వామి మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం సుమారు 30 సంవత్సరాలు పోరాటంతో మందకృష్ణ మాదిగ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాపోడ్, రాజశేఖర్, ఉప్పలపాడు రామకృష్ణ, కోట సుబ్బయ్య, గొల్లపల్లె రాముడు, మబ్బు గురప్ప, ఓబులేసు, ఎర్రగుంట్ల ప్రతాప్, శశి, కిరణ్, హరికృష్ణ, హుసేన్, నాగ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

**ఉగ్రమూకల దాడులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి..**



బద్వేల్ , ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డిలు బుధవారం తీవ్రంగా ఖండించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దాడిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఉగ్ర మూఖలను మట్టు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..

## చరిత్రను తిరగ రాసిన ఆదర్శ విద్యా నికేతన్....

రైల్వే కోడూరు ప్రభాత వార్త...



రైల్వే కోడూరు పట్టణ చరిత్రలో తొలిసారిగా ఆదర్శ విద్యా నికేతన్ విద్యార్థిని వల్లెపు మోనిష రైల్వేకోడూరు ఆదర్శ విద్యా నికేతన్ లో పదవ తరగతి పరీక్షలలో ప్రభంజనం సృష్టించిందని ఆదర్శ విద్యా నికేతన్ అధినేత కంచిరాజు చంగల్ రాజు కొనియాడారు ఇంత మంచి ర్యాంకుతో ఫలితం సాధించిన ఆదర్శ హై స్కూల్ విద్యార్థినిని అధ్యాపక బృందాన్ని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

## టూరిస్టులను చంపడం అమానవీయం

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాత వార్త

జమ్మూకాశ్మీర్, పహల్గాం లో టూరిస్టుల పైన ఉగ్రవాదుల కాల్పులు దారుణమని బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ సభ్యులు ఈ చర్యను తీవ్రంగా ఖండించారు మంగళవారం జమ్ముకష్మీర్ లోని పహల్గాం లో బైసరీన్ వ్యాలీ చూసేందుకు వెళ్లిన టూరిస్ట్ లపైన ఆర్మీ దుస్తుల్లో వున్న ఏడుగురు ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మందిని చంపడం అత్యంత దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ బాష, పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్,పూలే ఆశయ సాధన సమితి నాయకులు బద్వేలు బాలయ్య, పట్టణ అభివృద్ధి సొసైటీ సంయుక్త కార్యదర్శి బొజ్జా బాల గురన్న, జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.వెంకటరమణ యాదవ్, ఆర్యవైశ్య వర్తక సంఘం నాయకులు రామసుబ్బయ్య ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై రికార్డుల పరిశీలన

పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

23.04.2025 పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయానికి అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి వారు ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ లో భాగంగా జరుగుచున్నటువంటి అభివృద్ధి పనుల పురోగతిపై మరియు రికార్డుల పరిశీలనకు వచ్చారు. జరుగుతున్నటువంటి పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. త్వరిత గతిన సదరు పనులన్నీ పూర్తి చేసి డాక్యుమెంటరీ రూపొందించి కమిషనర్, పంచాయతీరాజ్ వారి కార్యాలయానికి పంపి సర్టిఫికేషన్ కు ఎంపిక అయ్యేలా దృష్టి పెట్టాలని ఈ.వో గురు మోహన్ కు సూచించడం జరిగింది. అలాగే పీలేరు గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటివరకు జరిగినటువంటి ఇంటి పన్ను, నీటి పన్ను, పన్నేతర మరియు రికార్డుల నిర్వహణ తదితర వాటిపై సిబ్బంది తోటి సమీక్షించడం జరిగింది. ఇంటి పన్నుల బకాయిలు 100 వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఫలితాలు సాధించిన శ్లోక పాఠశాల విద్యార్థులు

వేంపల్లె: ఏప్రిల్ 23 (ప్రభాత వార్త):



వేంపల్లి శ్లోక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆర్ వి ఎస్ మణికంఠ 592 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచాడు. ద్వితీయ స్థానంలో హార్థిక 590 మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి అభినందించారు. వేంపల్లి జెడ్పిటిసి రవికుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పివిఎల్. విద్యార్థులను అభివృద్ధిస్తున్న జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి.

## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ

పెనగలూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త : ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో తమ ప్రతిభ కనబరిచారు 1. కడప మోక్షిత 581 మార్కులు 2. మారం రెడ్డి మోక్షప్రియ 572 మార్కులు 3. చౌడువారపు సుధీర్ 571 మార్కులు 4. షేక్ నూర్జహాన్ 565 మార్కులు సాధించగా వీరిని ప్రిన్సిపాల్ ఎస్ సహజ బ్లెస్సి మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది ఈ ఫలితాలలో 23 23 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించగా స్కూల్ మొత్తంలో 94 విద్యార్థులు ఉత్తీర్ణులైనారు




## బివిఎన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త

202425 విద్యా సంవత్సరములో పదో తరగతి పరీక్షల్లో రాజంపేట బి వి ఎన్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. వై. భార్గవ్ రాజు 579/600, ఎస్ అబ్దుల్ ఆఫీస్ 578/600, వి.చరిత 576/600 మార్కులు సాధించారు. మొత్తం 35 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను అధ్యాపకులనుశాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, బివియన్ స్కూల్ కరస్పాండెంట్ కొండూరుశరత్‌కుమార్‌రాజు,మేనేజింగ్‌డైరెక్టర్‌భరత్ కుమార్ రాజు, ప్రిన్సిపల్ రాములు ప్రశంసించారు.

## పహాల్గంలో ఉగ్రవాద దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )



పహాల్గాంలో ఉగ్రవాద దాడికి నిరసనగా బుధవారము రాత్రి రాజంపేటలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన జరిగింది. స్థానికఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ సర్కిల్ వరకు రాజంపేట పౌర సమాజం రాజకీయ పార్టీలకతీతంగా అందరూ కలిసి కొవ్వొత్తులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. చంద్రమోళి, పసుపులేటి సుధాకర్ ఉపాధ్యాయులు సాయి సుబ్బారెడ్డి,స్వామినాథ, వెంకటేశ్వర రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, ప్రసాద్ రెడ్డి, నరసింహులు, గంగనపల్లి రమణయ్య, రమణ, మందా శ్రీనివాసులు, పోతుకుంట నాగేశ్వరావు, తోట నాగేశ్వరరావు, వివి రమణ, సునీత నారాయణ, వర్మ, గిరీష్,గిరిధర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు దాడికి పాల్పడిన తీవ్రవాదులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని వారికి సహకరించిన వారికి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా అందరూ కలిసి డిమాండ్ చేశారు

## నీటి సరఫరా చేయు సిబ్బందితో సమీక్షా సమావేశం

బద్వేల్ అర్బన్ ,ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నీటి సరఫరా చేయు సిబ్బందితో సమీక్షా సమావేశం బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషన్ నర్సింహారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు ఇస్తూ ఎక్కడ కూడా వాటర్ లీకేజీలు లేకుండా చూడటంతో పాటు నీరు ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా చేయి సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ , టీపీబీఓ నరసయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రేమ పాటాలు ఉపాధ్యాయులే విద్యార్థులకు వాట్సాప్ లో ప్రేమాయణం మొన్న గురప్ప గారి పల్లి. వీరబల్లి నిన్న గడికోట నేడు ఏ పాఠశాలల్లోనో?

రాయచోటి ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ఉన్నంత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠశాలల్లో ప్రేమాయణాలు జరుపుతూ సెల్ఫోన్లో కూడా ఒకరినొకరు వాట్సఅప్ చాటింగ్లో చేసుకుంటూ ప్రేమపాటలు నేర్పుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి అంతే కాకుండా ఈ మధ్యకాలంలో వీరమల్లె మండలంలోని పలుచోట్ల చోటుచేసుకున్నాయి మొదటగా మండలంలోని గురప్ప గారి పల్లి గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇదే తంతు జరిగి కొన్ని రోజుల విడవకముందే వీరబల్లిలో ప్రభుత్వ పాఠశాలలో జరిగినది అదేవిధంగా రెండు రోజుల క్రితం గడికోట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కూడా మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ విద్యార్థినిలు వాట్సాప్ లో చాటింగ్ చేసుకుంటూ వారి తల్లిదండ్రులకు తెలియడంతో ఇప్పటికే పలుచోట్ల ఈ విషయం చాప కింద నీరులా పాగిపోయింది జిల్లా విద్యాశాఖ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పర్యటించి జరిగే పరిణామాలను దృష్టిలో తీసుకొని అలాంటి కీచక తమ చర్యలు తీసుకొని పునరావతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు బాలికల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఉపాధ్యాయునిపై కేసు నమోదు... గడికోట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్యాంసుందర్ అదే పాఠశాలలో అమ్మాయిని వాట్సాప్ లో చాటింగ్ చేస్తూ ఉండడంతో విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లి హసీనా వేగం వీరబల్లిలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై మోహన్ నాయక్ తెలిపి కేసు నమోదు చేయించినట్లు వారు తెలిపారు

## 27న విశాఖపట్నంలో బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమావేశం



పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

భారతీయ అంబేద్కర్ సేన (బాస్) రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమావేశం, ఈనెల 27వ తేదీ ఆదివారం విశాఖపట్నంలోని అంబేద్కర్ భవన్ (అంబేద్కర్ లైబ్రరీ) నందు నిర్వహించబడుతున్నది కావున బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తప్పక హాజరు కావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు

**మండల స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు**

పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



202425 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ఎస్.ఎస్.సి బోర్డు బుధవారం ప్రకటించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో పీలేరు మండలానికి చెందిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు తమ సత్తా చాటారు. పీలేరు మండల పరిధిలో ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 4 ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటి నుంచి 854 మంది విద్యార్థులు ఈ ఏడాది మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన పది పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా వారిలో 647 మంది విద్యార్థులతో 79.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ విద్యాసంస్థల జాబితాలో పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నందలూరి భానుశేఖర్ రెడ్డి 600/581 మార్కులతో మండల స్థాయి ప్రథమ స్థానం, కోటపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కె. గాయత్రి 579 మార్కులతో ద్వితీయ స్థానం, జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. మమత 577 మార్కులతో తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారని మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి తెలిపారు. ఇందులో మండలంలోని గూడరేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 96 శాతం ఫలితాలతో ప్రథమ స్థానంలోనూ, పీలేరు పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు 39.2 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉన్నాయి.

## వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం..




వేంపల్లె :23(ప్రభాత వార్త) బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ పరీక్ష ఫలితాలలో జి సాయినాథ్ 600/597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం, జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించారన్నారు. అలాగే పి. గురు భావన 595, బి.వి ఉదయ్ అర్జున్ 592, సాధించి అద్భుత ప్రతిభను కనబడుచినట్లు తెలిపారు. అలాగే 590 కి పైగా 400 విద్యార్థులు, 580590 మధ్య మార్కులు 7 మంది విద్యార్థులు, 550580 మార్కుల మధ్య 32 మంది విద్యార్థులు విజయం సాధించారన్నారు. మొత్తం 155 మంది విద్యార్థులు హాజరు కాగా 500 పైగా విద్యార్థులు 95 మంది మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషి గురువుల తపన తల్లిదండ్రుల మద్దతుతో ఈ గొప్ప విజయానికి మద్దతు లభించిందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ గురువుల కృషిని తల్లిదండ్రుల సహకారాన్ని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ఉత్తమ విద్యను అందించడంలో కట్టుబడిగా కొనసాగుతుందని చెప్పారు.

## సివిల్స్2024 లో 316 ర్యాంక్ సాధించిన కె.ఎస్.కీర్తి రెడ్డి



కడప ,ఏప్రిల్23,ప్రభాత వార్త:

కడప నగరానికి చెందిన కర్ణపు చెలమారెడ్డి, శ్రీ కృష్ణా దంపతుల ప్రథమ కుమార్తె కె. శ్రీనివాస కీర్తి రెడ్డి సివిల్ సర్వీసెస్ 2024 తుది ఫలితాలలో 316 ర్యాంక్ సాధించింది.ఆమె బిట్స్ పిలాని లో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంది. పట్టుదల, క్రమశిక్షణ. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంత పెద్ద లక్ష్యమైనా చేరుకోవచ్చునని ఆమె విజయం మనకు తెలుపు తుంది.

## ఐఎస్ఓ సర్టిఫికేషన్ పనులను పరిశీలించిన డిపిఓ



పీలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

పీలేరు గ్రామపంచాయతీలో చేపట్టిన ఐఎస్ఓ సర్టిఫికేషన్ పనులను అన్నమయ్య జిల్లా పంచాయతీల అధికారి మస్తాన్ వలి పరిశీలించారు. సోమవారం అన్నమయ్య జిల్లా డిపిఓ స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు.

## చెన్నమరాజు పల్లె ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు: ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలంలోని చెన్నమరాజు పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెన్నమరాజు పల్లె గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రోడ్డు మీద ఇబ్బంది కరంగా ఉన్నందువలన గ్రామస్తుల వినతి మేరకు ఇక్కడ మంచి వాతావరణంలో ఈ పాఠశాలను మార్చామని తెలిపారు. ఇదే పాఠశాల ఉన్నత పాఠశాల గా అభివృద్ధి చెందడం సంతోషం కరమన్నారు. విద్యార్థులు ఇటువంటి మంచి వాతావరణంలో ఉన్న ఈ పాఠశాలలో బాగా చదువుకొని ఉపాధ్యాయులకు,తల్లి తండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మైసురా రెడ్డి పేదల ప్రాణాలు కాపాడుతున్న సీఎంఆర్ఎఫ్



పులివెందుల,ఏప్రిల్23,ప్రభాత వార్త:

సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో పేదల ప్రాణాలను ,ఆర్థికంగా బలహీన పడకుండా అందుకుంటోంది అని టీడీపీ పార్లమెంట్ కార్యదర్శిబొజ్జామైసురారెడ్డి అన్నారు. శాసనమ ండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో బుధ వారం లబ్ధి దారులకు ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శివారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట..

సుండుపల్లె, ఏప్రిల్23, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని క్రీడామైదానంలో స్వర్గీయ మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జయరామ్, వెంకటేష్ లు బుధవారం తెలిపారు. ఈనెల 27వ తేదీలోపు ఆసక్తి గల క్రీడాకారులు తమ టీము పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సుండుపల్లె క్రీడాకారుల కు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 40 వేలు, ద్వితీయ బహుమతి 20 వేలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందజేస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 9398701466 నెంబర్కు ఫోన్ చేసి తమ టీం పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల 30వ తేదీ సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలక్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలియపరిచారు

## మట్కాబీటరు అరెస్టు రూ.10890లు నగదు స్వాధీనం

రాజుపాళెం,ఏప్రిల్23,ప్రభాతవార్త. మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో బుదవారం యస్ఐ కత్తి వెంకటరమణ మట్కాబీటరు హరిబాబును అరెస్టు చేసి అతని వద్దనుండి మట్కాస్లిప్పులు,రూ.10890లు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.గ్రామాలలో అసాంఘీకకార్యకలాపాలు నిర్వహించినా,చట్టవ్యతిరేకచర్యలకు పాల్పడినా,మద్యం సేవించి శాంతిభద్రతలకు భంగం కల్గించినా చట్టపరమైన కఠిచర్యలు తప్పవని హెచ్చరించారు.

## పదవ తరగతి ఫలితాలలో వేంపల్లి స్వామి వివేకానంద విద్యార్థులు ప్రతిభ..



వేంపల్లి.. 23(ప్రభాత వార్త ) బుధవారం విడుదల అయినా పదవతరగతి పరీక్ష ఫలితాలలో వేంపల్లి స్వామి వివేకానంద విద్యార్థులు మండల లో మెరిగిన ఫలితాలు సాధించినట్లు కరెస్పాండంట్‌రామాంజనేయురెడ్డిపేర్కొన్నారు. అందులోభాగంగా వినయ్ 600 కు గాను 594 మార్కులు రేవంత్ రెడ్డి 600 కు గాను 592 మార్కులు సాధించిన ట్లు ఆయన తెలిపారు. ఈ ఫలితం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రతేకంగా అభినందనలు తెలిపారు..

## పది ఫలితాల్లో రవిచంద్ర మండల ఫస్ట్:గాలివీడు:

బుధవారం వెలువడిన 202425 పదవతరగతి ఫలితాల్లో రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వి.అనోఫియా (583) మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మనుయల్,సైజు థామస్ లు తెలిపారు.అంతేగాక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పి.నరేంద్ర రెడ్డి (580) మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానం నిలిచారన్నారు.రవిచంద్ర పాఠశాలకు సంభందించి టి.చంద్రకళ(574),ఎస్ మహితేజ నాయుడు(571), బి.శశికళ(569),కె.యశశ్రీ(566),ఎస్.ఆఫ్తాబ్(559),బి.రాజేష్ నాయక్(558),పి.సాయి స్నికిత(553) మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల యాజమాన్యం,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.



## శ్రీ సాయి బాలాజీ లో మెరిసిన విద్యా కుసుమం...

రైల్వేకోడూరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త..శ్రీ సాయి బాలాజీ లో మెరిసిన విద్యా కుసుమం...

రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో మొన్న జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మణిదీప్ అనే విద్యార్థి 582 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల అధినేతలు పోకల బాబు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు తెలిపారు

### ప్రభుత్వ పాఠశాల విద్య పై ర్యాలీ

పెనగలూరు ఏప్రిల్ 23 ప్రభాతవా తల్లిదండ్రులారా మీ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి నాణ్యమైన విద్యను నేర్చుకోవాలని చక్రం పేట ప్రభుత్వఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లేపాకు గోపాలకృష్ణ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులను కోరారు. బుధవారం చక్రం పేట పూర్వీకులలో పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రభుత్వ విద్య పై ప్రజలకు అవగాహన కల్పించారు.

**CHANGE OF NAME**

i,Narappagari Eswar Reddy(OLD NAME), s/o Narreddy Narappagari Veera Reddy, R/o. 12/643, Kota street, Proddatur, YSR District, A.P-516360. I changed my name to NARAPPAGARI ESWARA REDDY(New name). Henceforth, I will be known as NARAPPAGARI ESWARA REDDY.

